# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.31.07.2025.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

- ☐ సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.
- ☐ ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.
- ☐ పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.... డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు.

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.**31.07.2025** తేదిన పదవీ విరమణ చేసిన 6 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి. సరిత ఐ.పి.ఎస్. గారు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

**పదవీవిరమణ పొందిన వారి వివరాలు :**

| క్ర.సం | పేరు | హోదా | విధులు నిర్వహణ |
|---|---|---|---|
| (1) | శ్రీ వై.నాగరాజు | సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు | సి.సి.ఆర్.బి |
| (2) | శ్రీ ఏం.జి.అబ్బాస్ | అస్సిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు | మహిళా పి.ఎస్. |
| (3) | శ్రీ వై.సాయి బాబు | అస్సిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు | సి.ఏ.ఆర్. |
| (4) | శ్రీ పి. రమేష్ | పోలీసు కానిస్టేబుల్ | పటమట |
| (5) | శ్రీ ఎస్.వెంకట రావు | హోంగార్డు | హోంగార్డు యూనిట్ |
| (6) | శ్రీమతి బి.దుర్గా దేవి | మహిళా హోంగార్డు | హోంగార్డు యూనిట్ |

ఈ సంధర్భంగా అడ్మిన్ డి.సి.పి. గారు మాట్లాడుతూ... పధవీ విరమణ చేస్తున్న అధికారులంధరికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు తెలియజేశారు. ఈ నేపధ్యంలో ప్రతి ఒక్క అధికారిని మరియు వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. పధవీ విరమణ చేసిన అధికారులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఇప్పటి నుండి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది కనుక అధ్యాత్మిక పరంగా వెళ్లడమో లేధా ఏదో ఒక వ్యాపకం చూసుకోవాలి అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు.

అనంతరం పధవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ. పి. ఎస్. గారు, క్రైమ్ డి.సి.పి. శ్రీ కె. తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, ఎ. ఓ. శ్రీమతి సునీత గారు, ఆర్.ఐ. సురేష్ రెడ్డి గారు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

★★★